
# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 107 పేజీలు - 6 మంగళవారం 11 మార్చి 2025


## పోసాని కృష్ణమురళికి బెయిల్ మంజూరు



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి10:** సినీ నటుడు, రచయిత, వైసిపి నేత పోసాని కృష్ణమురళికి నరసారావుపేట జిల్లా కోర్టు బెయిల్ మంజూరు చేసింది. రూ. 10 వేల చొప్పున ఇద్దరు వ్యక్తుల పూచీకత్తుపై పోసానికి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దర్యాప్తులో భాగంగా ఆయనను సోమవారం నరసా రావుపేట కోర్టులో హాజరుపరిచారు. గత ఏడాది నవంబరులో నరసారావుపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోసాని కృష్ణ మురళిపై తెలుగు దేశం పార్టీ నాయకుడు కొట్టా కిరణ్ ఫిర్యాదు చేశారు. ఎపి సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశా రని ఫిర్యాదులో ఆయన పేర్కొన్నారు.



- అందుకే కేంద్రం సాయం కోరుతున్నాం
- మోడీ ఇచ్చిన హామీ మేరకు నిధులు అడుగుతన్నం
- 39సార్లు కాకుంటే 99 సార్లు ఢిల్లీ వెళతాం
- అవసరమైతే ఢిల్లీలో ధర్నాకైనా వెనకాడం
- మూసీకి నిధులు తెలస్తే కిషన్‌రెడ్డికి సన్మానం
- మీడియా చిట్‌చట్‌లో సిఎం రేవంత్ వెల్లడి

# ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమిత నిధులు

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి10:** ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమితమైన కేటాయింపులు ఉంటాయని.. అందుకే కేంద్ర ప్రభుత్వాన్ని నిధులు అడుగుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ప్రధాని మోదీ ఇచ్చిన హామీ మేరకే నిధులు ఇవ్వాలని కోరుతున్నట్లు సీఎం చెప్పారు. 39 సార్లు కాకుంటే 99 సార్లు దిల్లీ పోతాం.. తప్పేంటని సీఎం ప్రశ్నించారు. సందర్భం వస్తే నిధుల విషయంలో దిల్లీలోనైనా ధర్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సీఎల్పీలో సీఎం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.'తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ భయపెడతారనే ప్రభుత్వానికి బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సహకరించచడంలేదని సిఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. మనోహర్ లాల్ ఖట్టర్ వచ్చేది కూడా కిషన్ రెడ్డికి తెలియదా? అని ప్రశ్నించారు. ఆర్ఆర్ఆర్ ఇచ్చామని మోదీ అన్నారని, అదే ఇవ్వమంటున్నామని రేవంత్ అన్నారు. 'జైపాల్ రెడ్డి తెచ్చిన మెట్రో కనిపిస్తోంది..కిషన్ రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడనిధ్వజమెత్తారు. ప్రాజెక్టులు ముందుకెళ్లకుండా అడ్డుకుంటోంది బిజెపి ఎంపిలేనని మండిపడ్డారు. మూసీకి నిధులు తెస్తే కిషన్ రెడ్డికి సన్మానం చేస్తానని రేవంత్ సవాల్ చేశారు. అఖిలపక్ష సమావేశానికి పిలిస్తే కిషన్ రెడ్డి రాలేదని ఆరోపించారు. తెలంగాణకు కావాల్సిన అనేక అంశాలను క్లియర్ చేసుకుని వచ్చానని, కులగణన ప్రభావం వల్లే అన్ని పార్టీలు బిసిలకు టికెట్లు ఇచ్చాయన్నారు. మెట్రో తెచ్చానన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డినే నిధులు వివరాలు 2లో

## ప్రధాని మోడీ, ఓం ప్రకాష్ బిర్లాతో ఎంపి ఈటల రాజేందర్ భేటీ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, మార్చి10:** బిజెపి ముఖ్యనేత, మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ ప్రధాని నరేంద్ర మోడీ,లోక్‌సభ స్పీకర్ ఓం ప్రకాశ్ బిర్లాతో భేటీ అయ్యారు. సోమవారం ఢిల్లీలోని కుటుంబసమేతంగా వెళ్లి వారిని కలిశారు. తెలంగాణ బిజెపికి కొత్త అధ్యక్షుడిని నియమిస్తారని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఈటల రాజేందర్ బిజెపి ముఖ్య నేతలను కలవ డం ప్రాధాన్యత సంతరించు కున్నది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి ఈటల రాజేందర్ పేరు ఖరారు అ యిందని,అందుకే అధిష్టానం పెద్దల ఆశీర్వాదం తీసుకునేందుకు కుటుంబ సమేతంగా ఢిల్లీకి వెళ్లా రని చర్చించుకుంటున్నారు. కాగా, ఈ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి పదవి కోసం ధర్మపురి అర్వింద్, మాధవనేని రఘునందన్ రావుతో పాటు పలు వురు నాయకులు ప్రయత్నం చేయగా.. అధి ష్టానం మాత్రం ఈటలవైపే మొగ్గు చూపిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈటల రాజేందర్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి పదవి ఇస్తే బిజి సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇచ్చినట్లవుతుందని బిజెపి అగ్రనాయకులు భావిస్తున్నట్లు సమాచారం.

## 12 నుంచి అసెంబ్లీ సమావేశాలు

- తొలిరోజు గవర్నర్ ప్రసంగం
- అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి



# రేవంత్‌రెడ్డికి ఢిల్లీలో ఏం నడుస్తలేదు

- ఆయన వల్లే కోవర్టుల టాపిక్ తెచ్చిన రాహుల్
- గతంలోనే దాసోజుకు ఎమ్మెల్సీ ఇద్దాంమనుకున్నాం.. బీజేపీ అడ్డుకుంది : కేటీఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి10:** రేవంత్ రెడ్డికి ఢిల్లీలో పనిపోయిందని.. అక్కడ ఎవరూ రేవంత్‌రెడ్డిని ఖాతరు చేయడం లేదని.. ఆయన గురించి తెలిసినందువల్లే రాహుల్‌గాంధీ కోవర్టుల టాపిక్ తీసుకొచ్చారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ సోమవారం ఉదయం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్ , హరీష్ రావు పాల్గొన్నారు. అనంతరం కేటీఆర్ మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. దాసోజు శ్రవణ్‌ను గతంలోనే టీఆర్ఎస్ ప్రతిపాదించిందని.. 2023లో అప్పుడు బీజేపీ



ఆపిందన్నారు. ఆయన గతంలో టీఆర్ఎస్‌ను వీడకపోతే ఎప్పుడో ఎమ్మెల్సీ అయ్యేవారని అన్నారు. పట్టుబట్టి బీజేపీ వివరాలు 2లో




## పీజీ మెడికల్ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి10:** మెడికల్ విద్యకు సంబంధించి పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన తెలంగాణ మెడికల్ కాలేజెస్ (అడ్మిషన్ ఇన్‌టు పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులు) రూల్స్ 2017లోని కొన్ని నిబంధనలను సవాల్‌చేస్తూ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి ఈశ్వరయ్య దాఖలుచేసిన పిల్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఈ పిల్‌ను విచారించిన జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్‌లతోకూడిన ధర్మాసనం వివరాలు 2లో

## ప్రణయ్ హత్య కేసులో నల్గొండ కోర్టు సంచలన తీర్పు

- సుభాష్‌శర్మకు ఉరిశిక్ష.. మిగిలిన వారికి యావజ్జీవ శిక్ష



**తొలి అక్షరం/నల్గొండ,మార్చి10:** రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మిర్యాలగూడ పెరుమాళ్ల ప్రణయ్ హత్య కేసులో తుది తీర్పును సోమవారం నల్లగొండ కోర్టు వెల్లడించింది. ఏ2 సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధిస్తూ న్యాయస్థానం సంచలన తీర్పు ఇచ్చింది. నిందితులు అందరికీ యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ ఎస్సీ, ఎస్టీ సెషన్స్ రెండో అదనపు న్యాయ స్థానం కీలక తీర్పు వెలువరించింది. 302, 120 ఐపీసీ, 109, 1989 సెక్షన్ ఐపీసీ ఇండియన్ ఇండియన్ ఆర్మ్ యాక్ట్ 1959 ప్రకారం శిక్ష విధించింది. శిక్ష తగ్గించాలని న్యాయమూర్తిని ఈ సందర్భంగా నేరస్తులు వేడుకున్నారు. హార్ట్ పెషేంట్, కుటుంబ సభ్యుల ఆరోగ్యం, చిన్న పిల్లలు ఉన్నారని కొందరు నేరస్తులు న్యాయ స్థానానికి తెలిపారు. ఉగ్రవాది అస్గర్ అలీకి సుపారీ.. అయితే ఏ2 సుభాష్ శర్మకు నల్గొండ కోర్టు ఉరిశిక్ష విధించింది. ప్రణయ్ హత్యలో సుభాష్ శర్మ కీలకపాత్ర పోషించాడు. సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధిస్తూ నల్గొండ కోర్టు తీర్పు వివరాలు 2లో



## యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**తొలి అక్షరం/యాదగిరిగుట్ట,మార్చి10:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దర్శించుకున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా యాగ శాలలో నిర్వహిస్తున్న మహాపూర్ణాహుతికి హాజరయ్యారు. అదేవిధంగా చక్రతీర్థ స్నానంలో పాల్గొన్నారు. అంతకుముందు కొండపైన వీవీఐపీ అతిథి గృహ వద్దకు వివరాలు 2లో

# ముగిసిన ఎంఎల్‌సి నామినేషన్ల పర్వం

- నేడు నామినేషన్ల పరిశీలన
- 13 వరకు ఉపసంహరణకు గడువు
- ఆ తర్వాత అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వెల్లడించనున్న ఇసి



## ఇందిరమ్మ ఇండ్లకు గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించాలి

రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్ మార్చ్ 10:** జనవరి మూడవ వారంలో నిర్వహించిన గ్రామసభల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం నాడు సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్లపై మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో హౌసింగ్ స్పెషల్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపి గౌతమ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జనవరి 26వ తేదీన మోడల్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక వివరాలు 2లో

## ప్రణయ్ హత్యకేసులో బాధితులకు న్యాయం: రంగనాథ్

తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి10: తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. హత్య జరిగిన సమయంలో జిల్లా ఎస్పీగా పనిచేసిన రంగనాథ్ ఈ తీర్పుపై స్పందించారు. ఈ కేసులో కీలక విషయాలను ఆయన మీడియాకు వెల్లడించారు. ఆలస్యం అయినా.. బాధితులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని చెప్పడానికి తాజా తీర్పు నిదర్శనం అన్నారు. కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన అధికారులు, సాక్షులకు ఆయన అభినందలు తెలిపారు. ప్రస్తుతం రంగనాథ్.. హైడ్రా కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించాలి

(మొదటి పేజీ తరువాయి)

చేసిన 562 గ్రామాల్లో ఎదురైన పరిస్థితులు, మంచి చెడులను పరిగణనలోకి తీసుకొని ఇప్పటివరకు ఎదురైన సమస్యలను అంచనావేసి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టాలని సూచించారు. అర్హతగల లబ్దిదారులను గుర్తించడంలో పకడ్బందీగా వ్యవహరించాలి.వీలైనంత మేరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఏ దశలో ఉన్నాకూడా అనర్హులని తేలితే వాటిని రద్దుచేస్తామని ప్రకటించారు.ఇండ్ల కోసం దరఖాస్తు చేసిన సమయంలోనే వారి అర్హతలను నిర్ధారించగలగాలి, దీనివలన సమయంతోపాటు అర్హులకు న్యాయం జరుగుతుంది. అర్హతలేని వారు లబ్దిదారుల జాబితాలో చేరకుండా ప్రాథమిక స్థాయిలోనే గుర్తించాలి.అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే ఈ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అర్హులైన వారు ఇండ్లు పొందలేదని ఫిర్యాదులు ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలి. ఇండ్ల మంజూరులో నిరుపేదలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి.రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల విషయంలో నిరుపేదలు ఎదురు చూస్తున్నారు. వారి ఆశలకు అనుగుణంగా అధికారులు పనిచేసి అత్యంత నిరుపేదలను ఎంపిక చేసి పారదర్శకంగా జాబితాను తయారు చేయాలి. ఏదశలోనూ అనర్హులకు మంజూరు చేశామన్న మాటే రాకూడదు.

## యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

(మొదటి పేజీ తరువాయి)

చేరుకున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అక్కడి నుంచి బ్యాటరీ వాహనంపై స్వామివారి మాడ వీధుల గుండా స్వయంభు పంచనరసింహస్వామి వారి దర్శించుకునేందుకు ఆలయంలోకి ప్రవేశించారు. ఆలయ ఉత్తర దిశలో ఏర్పాటు చేసిన యాగశాలలకు వెళ్లి పూర్ణాహుతిలో పాల్గొన్నారు. అనంతరం గర్భగుడిలో స్వయంభు నారసింహుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## కాంగ్రెస్ పార్టీలో ఓ పద్ధతి ఉంటుంది

### - ఎప్పుడు ఎవరికైనా అవకాశం వస్తుంది: విజయశాంతి

తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి10: కాంగ్రెస్ పార్టీలో ఓ పద్ధతి ఉంటుందని, పనిచేసే వారికి ఎప్పుడో ఒకప్పుడు ఎవరికైనా అవకాశం వస్తుందని నటి విజయశాంతి అన్నారు. ఒక ఆలోచన.. ముందుచూపుతో రాష్ట్ర ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని ఎమ్మెల్సీ అభ్యర్థి విజయశాంతి అన్నారు. ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా ప్రభుత్వం నెరవేర్చుతుందని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు.'నేను గతంలోనూ కాంగ్రెస్‌లో పనిచేశాను. కానీ, ఏనాడూ ఇది కావాలని పార్టీని అడగలేదు. పార్టీ హైకమాండ్ నాకు అవకాశం ఇచ్చినా.. నాకు వద్దు.. నేను ముందు పనిచేస్తా అని అన్నాను. గతంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా పనిచేశాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు తిరిగి కాంగ్రెస్‌లోకి వచ్చాను. పార్టీ హైకమాండ్ ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకుంటుందో ఎవరికీ తెలియదు. ఎవరికి ఏ బాధ్యత ఇవ్వాలనుకుంటుందో అదే ఇస్తుంది. పార్టీలో ఉన్నవారందరూ కాస్త ఓపిక పట్టాలి. పార్టీ నాకు ఎప్పుడు బాధ్యతలు అప్పగిస్తుందో.. అప్పుడే మాట్లాడాలి.. పని చేయాలి అని అనుకున్నాను. అవకాశం కోసం ఎదురు చూశాను. కాంగ్రెస్ పార్టీలో ఒక సిస్టమ్ ఉంది. అది మీరకుండా ప్రతిఒక్కరూ పనిచేయాల్సి ఉంటుంది. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపించే దిశగా పోరాడుతాం' అని అన్నారు.



## ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమిత నిధులు

(మొదటి పేజీ తరువాయి)

అడుగుతున్నాం. ఎన్‌హెచ్ భూసేకరణకు అడ్డుపడుతున్నది ఈటల రాజేందర్ కాదా? భూసేకరణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది అని అన్నప్పుడు మాతో కదా చర్చించాలి. కేంద్ర మంత్రులు హైదరాబాద్ వచ్చి సమీక్షలు పెడితే కిషన్ రెడ్డి ఎందుకు రాలేదు. కేసీఆర్ బాధపడుతారని కిషన్‌రెడ్డి రాలేదా? పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సమీక్ష పెడితే ఎందుకు రాలేదు? ఇతర రాష్ట్రాలకు ఇచ్చిన ప్రాజెక్టులు తెలంగాణకు ఎందుకు ఇవ్వలేదు. హైదరాబాద్ అభివృద్ధిని ఇతర ప్రాంతాలకు విస్తరించాలని మేం భావిస్తున్నాం. రాష్ట్రానికి నిధులు రాకూడదని భారాస చూస్తోంది. రాష్ట్రాభివృద్ధి, కేంద్ర నిధులపై చర్చకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సిద్ధం కావాలి. చర్చకు నేను, భట్టి విక్రమార్క రావడానికి సిద్ధంగా ఉన్నాం. అధిక నిధులు ఇచ్చినట్లు నిరూపిస్తే కిషన్‌రెడ్డికి సన్మానం చేస్తాం అని అన్నారు. భారాస హయాంలో పదేళ్లలో ప్రాజెక్టులు కట్టిఉంటే.. ఇప్పుడు ఏపీతో సమస్య వచ్చేది కాదు. మందకృష్ణ మాదిగ అంటే నాకు గౌరవం ఉంది. పోటీ పరీక్షల ఫలితాలకు.. రిజర్వేషన్లకు ఎలాంటి సంబంధం లేదు. మందకృష్ణ భాజపా నేతలా మాట్లాడితే ఎలా? గతంలో ఎప్పుడో వచ్చిన నోటిఫికేషన్లకు ఎస్సీ వర్గకరణ అంశం వర్తించదు. ఏదైనా చేయాలని చూస్తే న్యాయపరమైన చిక్కులు వస్తాయి. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏం మాట్లాడుతున్నారో నాకు తెలియదు. కేటీఆర్, కిషన్‌రెడ్డి కలిసి తిరుగుతున్నారని నేను చెబుతున్నా' అని సీఎం పేర్కొన్నారు. అఖిల పక్ష సమావేశానికి పిలిస్తే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సికింద్రాబాద్‌లో ఉండి కూడా రాలేదని.. కేసీఆర్ బాధపడుతారని కేంద్రమంత్రి సహకరించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సబర్మతి, యమునా, గంగా ప్రక్షాళనకు నిధులు ఇస్తున్న కేంద్రం మూసీకి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కుల గణన ప్రభావమే అన్ని పార్టీలు బీసీలకు టికెట్లు ఇచ్చాయన్నారు. హరీష్ రావు మోసం వల్లే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓడిపోయామని విమర్శించారు.'నేను రాష్ట్ర ముఖ్యమంత్రిని. కేసీఆర్‌ను ఓడించింది నేను. కేసీఆర్‌ను గుండుసున్నా చేసింది నేను. కేసీఆర్‌ను బండకేసి కొట్టింది నేను. అడ్డగోలుగా మాట్లాడడంలో కేసీఆర్‌కు మించినవాళ్ళు ఎవరున్నారు.కేటీఆర్ స్థాయి ఏంటి. కేసీఆర్‌కు బలుపు తప్ప ఏముంది. తండ్రీ కొడుకులకు బలుపు తప్పా ఏముంది.అసెంబ్లీలో అధికారపక్షం కంటే ప్రతిపక్షానికి ఎక్కువ సమయం ఇస్తున్నాం' అని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతిపక్షం లేని రాజకీయాలు చేయాలని తాము అనుకోవడం లేదన్నారు. వాళ్ళు మూసేసిన ధర్నా చౌక్ మేం తెరిచామన్నారు. విమర్శలు చేస్తే పరిశీలించుకుంటామని.. సలహాలు ఇస్తే తప్పకుండా స్వీకరిస్తామని వెల్లడించారు. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ వీలైనంత త్వరగా పూర్తి చేస్తామన్నారు. జీతభత్యాలు తీసుకొని పని చేయని వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. పార్టీ నిర్ణయాలు ప్రెసిడెంట్ తీసుకుంటారని.. అభ్యర్థుల ఎంపిక విషయంలో పూర్తి స్వేచ్ఛ పార్టీ అధ్యక్షుడికి ఉంటుందని తెలిపారు. పదేండ్లలో అప్పులు, తప్పులు తప్పా కేసీఆర్ ఏం చేయలేదన్నారు. అప్పుల విషయంలో కేసీఆర్ తప్పుడు లెక్కలు చూపెట్టారని దుయ్యబట్టారు.కేసీఆర్ చేసిన అప్పులు, తప్పులు కాగ్ రిపోర్ట్ అసెంబ్లీలో బయట పెడుతామన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు దుర్మార్గులని మండిపడ్డారు. తెలంగాణలో శవాలు లేస్తున్నాయని తెలియగానే తీన్మార్ డాన్సులు చేస్తున్నారని.. పంటలు ఎండితే ప్రతిపక్షాలు సంతోష పడుతున్నాయని విమర్శించారు. ప్రజలు ఇబ్బందులు పడితే బాధపడాలని.. ఇంత దుర్మార్గులు ప్రపంచంలో ఎవరైనా ఉంటారా అని అన్నారు. రోజమ్మ పెట్టిన రొయ్యల పులుసు తిన్నది ఎవరని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే ఈ తలనొప్పులు ఉండకపోయేదన్నారు. ప్రగతి భవన్‌కు పిలిచి పంచభక్ష పరమాన్నాలు పెట్టింది ఎవరన్నారు. కరువు వస్తే ఇంత పంట పండుతుందా అని అన్నారు.

## 12 నుంచి అసెంబ్లీ సమావేశాలు

- తొలిరోజు గవర్నర్ ప్రసంగం
- అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి10: ఈ నెల 12 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జిజష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. 13న గవర్నర్ ప్రసంగంపై చర్చ ఉంటుంది. 14న హోలీ సెలవు కారణంగా అసెంబ్లీకి కూడా సెలవు. 15న గవర్నర్ ప్రసంగానికి సిఎం రేవంత్ సమాధానం ఇస్తారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న సందర్భంగా రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన



కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో అధికారులతో సమీక్షిస్తూ, గౌరవ శాసన సభ్యులు, శాసనమండలి సభ్యులు, లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని, అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. బ్జడెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలని సి.ఎస్ అన్నారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సి.ఎస్ పేర్కొన్నారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, జయేష్ రంజన్, రవి గుప్తా, ముఖ్య కార్యదర్శులు సందీప్‌కుమార్ సుల్తానియా, శైలజా రామయ్యర్, సంజయ్ కుమార్, దాన కిషోర్, శ్రీధర్, ఎస్.ఎ.యం. రిజ్వీ, కార్యదర్శులు యోగితా రాణా, లోకేష్ కుమార్, క్రిస్టినా జెడ్ చోంగ్తు, బుద్ధ ప్రకాష్ జ్యోతి, రఘునందన్ రావు, అనితా రామచంద్రన్, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## ప్రణయ్ హత్య కేసులో నల్గొండ కోర్టు సంచలన తీర్పు

(మొదటి పేజీ తరువాయి)

వెలువరించింది. ఇప్పటికే జైల్లో ముగ్గురు నిందితులు శిక్ష అనుభవిస్తున్నారు. ఉగ్రవాది అస్గర్ అలీకి సుపారీ ఇచ్చి ప్రణయ్‌ను అమృత తండ్రి హత్య చేయించాడు. ఏడుగురితో ఓ గ్యాంగ్‌ను అస్గర్ అలీ ఏర్పాటు చేశాడు. గుజరాత్ మాజీ హెూంమంత్రి హరెన్ పాండ్యా హత్య కేసులో నిందితులతో కలిపి అస్గర్ అలీ గ్యాంగ్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కాగా.. పెరుమాళ్ల ప్రణయ్ హత్యకేసులో నల్లగొండ ఎస్సీ, ఎస్టీ జిల్లా సెషన్‌కోర్టు కీలక తీర్పు వెలువరించింది. 2018 సెప్టెంబర్ 14వ తేదీన హత్యకు ప్రణయ్ గురయ్యాడు. గర్భవతిగా ఉన్న భార్య అమృతను నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని ఆస్పత్రికి తీసుకువెళ్లి.. తిరిగి వస్తుండగా.. దుండగులు ప్రణయ్‌పై కత్తులతో దాడి చేసి హతమార్చారు. తన కూతురిని కులాంతర వివాహం చేసుకున్నాడనే కక్షతో సుఫారీ గ్యాంగ్‌తో ప్రణయ్‌ను మారుతీరావు హత్య చేయించాడు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసుశాఖ అన్ని కోణాల్లో విచారణ పూర్తిచేసి 1600పేజీల్లో చార్జిషీట్ నివేదికను రూపొందించింది. అప్పటి ఎస్పీ ఏవీ రంగనాథ్ పర్యవేక్షణలో విచారణ పూర్తిచేసి హత్యకేసుల్లో ఎనిమిది మంది నిందితుల పాత్ర ఉందని నిర్ధారించి, 2019 జూన్ 12 వ తేదీన చార్జిషీట్ దాఖలు చేయగా నల్లగొండ ఎస్సీ, ఎస్టీ జిల్లా సెషన్ కోర్టు విచారణ మొదలుపెట్టింది. సుమారు 5సంవత్సరాల 9నెలల కాలం పాటు విచారణ కొనసాగగా, పోలీస్ శాఖ సమర్పించిన చార్జిషీట్ నివేదిక, పోస్టుమార్టం రిపోర్టు, సైంటిఫిక్ ఎవిడెన్స్‌లతో పాటు సాక్షులను న్యాయస్థానం విచారించి తుది తీర్పును ఈరోజు రిజర్వు చేసింది. ప్రణయ్ హత్యకేసులో ఏ1 తిరునగరు మారుతీరావు, ఏ2 బీహార్‌కు చెందిన సుభాష్‌శర్మ, ఏ3 అజ్గర్‌అలీ, ఏ4 అబ్దుల్‌బారీ, ఏ5 ఎం.ఏ కరీం, ఏ6 తిరునగరు శ్రవణ్‌కుమార్, ఏ7 శివ, ఏ8 నిజాం నిందితులుగా పోలీసులు కోర్టుకు సమర్పించిన చార్జిషీట్‌లో పేర్కొన్నారు. ప్రధాన నిందితుడు మారుతీరావు(ఏ–1) 2020 మార్చిలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ కేసులో నిందితుల పాత్రపై సాక్ష్యాధారాలను పరిగణించి శిక్ష ఖరారు చేస్తూ న్యాయస్థానం వెల్లడించింది. సుభాష్‌శర్మ (ఏ–2), అస్గర్‌అలీ(ఏ–3) విచారణ ఖైదీలుగా ఉన్నారు. మిగిలిన ఐదుగురు నిందితులు బెయిల్‌పై విడుదలై కోర్టు విచారణకు హాజరవుతున్నా విషయం తెలిసిందే.

## పీజీ మెడికల్ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

(మొదటి పేజీ తరువాయి)



ఈ మేరకు తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానిస్తూ.. 'పిటిషనర్ ఉద్దేశం మంచిదే అనడంలో ఎలాంటి సందేహం లేదని పేర్కొంది. అయితే కోర్టు నిర్ణయాలతో తీవ్రంగా ప్రభావితమయ్యే ఇతర అభ్యర్థుల వాదనలు వినకుండా ఇలాంటి విషయాలపై నిర్ణయం తీసుకోలేమని స్పష్టం చేసింది. ఆల్ ఇండియా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్ అధ్యక్షుడి హెూదాలో జస్టిస్ ఈశ్వరయ్య ఈ పిల్ వేసినట్లు సమాచారం. పీజీ మెడికల్ అడ్మిషన్లలో మెరిట్ ఆధారంగా సీట్లు పొందిన రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులను ఓపెన్ కేటగిరీలో సీట్లు పొందడానికి అనుమతించకుండా రిజర్వ్‌డ్ కేటగిరీలో ఎంచుకోవాలని నిబంధన విధించారు. దీంతో రిజర్వ్‌డ్ కేటగిరీలో సీట్లు తగ్గిపోతున్నాయని, ఈ నిబంధనను మార్చాలని ఆయన సుప్రీంకోర్టును కోరారు. ఈ అంశాన్ని పరిశీలించిన ధర్మాసనం ఇందులో విభిన్న సంక్లిష్టమైన అంశాలు ఉన్నాయని, ఎవరైనా బాధితులు వ్యక్తిగతంగా కోరితే కోర్టు ఆ విషయాలను పరిగణనలోకి తీసుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్రంలో టీజీఎడ్‌సెట్ 2025 నోటిఫికేషన్ విడుదలైంది. జూన్ 1వ తేదీన రెండు సెషన్లలో ఆన్‌లైన్ విధానంలో ఎడ్ సెట్ పరీక్ష నిర్వహించనున్నట్లు కన్వీనర్ వెంకట్రాంరెడ్డి తెలిపారు. హనుమకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో సెట్ ఛైర్మన్, కేయూ వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఆన్‌లైన్ దరఖాస్తులు మార్చి 12 నుంచి మే 13వ తేదీ వరకు స్వీకరిస్తారు. రూ 250 అపరాధ రుసుంతో మే 20 వరకు, రూ.500 అపరాధ రుసుంతో మే 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

## రేవంత్‌రెడ్డికి ఢిల్లీలో ఏం నడుస్తలేదు

(మొదటి పేజీ తరువాయి)

ఆపిందని... ఇప్పుడు వారు ఆపినప్పటికీ దాసోజుకు బీఆర్‌ఎస్ అవకాశం ఇచ్చిందని మాజీ మంత్రి అన్నారు. రేవంత్ రెడ్డిది ఢిల్లీలో ఏమీ నడుస్తలేదన్నారు. సాక్షాత్తు రాహుల్ గాంధీ గుజరాత్‌లో రేవంత్‌ను ఉద్దేశించి తమ పార్టీలో బీజేపీకి కోవర్టులు ఉన్నారని అన్నారన్నారు. రేవంత్ జుట్టు ఢిల్లీలో ఉందని.. ఆయన స్థానంలో ఎవరు ఉన్నా అదే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. స్ట్రాంగ్ లీడర్లను బీజేపీ, కాంగ్రెస్ ఎదగనివ్వదని విమర్శించారు. ఇప్పటికీ మంత్రివర్గ విస్తరణ లేదన్నారు. రేవంత్ రెడ్డికి అంత ఉంటే ముందు కేబినెట్ విస్తరణ చేసేవారన్నారు. 39 సార్లు ఢిల్లీకి ఫ్లైట్ ఎక్కడం దిగడం తప్ప చేసింది ఏం లేదని విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి చుట్టూ నలుగురు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు ఉన్నారని కామెంట్స్ చేశారు. వారి సహకారంతో డబ్బులు భారీగా సంపాదిస్తున్నారని ఆరోపించారు. టీడీఆర్ పేరిట రేవంత్ రెడ్డి భారీ కుంభ కోణానికి తెర లేపబోతున్నారని.. వెంటనే దీనిమీద శ్వేతా పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 1947 నుంచి దేశ చరిత్రలో ఇప్పటివరకు ఏ సీఎం ఇంత స్థాయిలో డబ్బులు సంపాదించడం తెలియదేమో అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రైవేట్ వ్యక్తుల దోపిడీ పెరిగి ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందన్నారు. ఇండియా టుడే సదస్సులో రేవంత్ రెడ్డి దివాళాకోరుతనం బయట పెట్టుకున్నారని మండిపడ్డారు. ఈ బడ్జెట్ సమావేశాలకు బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతారని అన్నారు. గవర్నర్ అడ్రెస్ కార్యక్రమంలో కూడా అటెండ్ అవుతారని తెలిపారు. రేవంత్ స్థాయికి తాము చాలన్నారు. 'ఒక లీడర్‌గా , మాజీ మంత్రిగా, కేసీఆర్ బిడ్డగా, ఆయన అభిమానిగా.. నా వ్యక్తిగత అభిప్రాయం మేరకు ఈ చిల్లర గాళ్ళ ముందుకు రావాల్సిన అవసరం లేదు. కేసీఆర్ వస్తారా లేదా అన్నది ఆయన వ్యక్తిగతం' అని చెప్పుకొచ్చారు. త్వరలో తెలంగాణాలో పది ఉప ఎన్నికలు రాబోతున్నాయని సంచలన ప్రకటన చేశారు. తమకు ఈ మేరకు సమాచారం ఉందన్నారు. అందులో భాగంగానే ఎమ్మెల్సీ ఎన్ని కలకు దూరంగా ఉన్నామన్నారు. బీజేపీ సోషల్ మీడియాలో ఎక్కువ.. సొసైటీలో తక్కువ అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణాలో ఆర్‌ఆర్‌టాక్స్ నడుస్తోందన్న మోడీ ఎందుకు విచారణ చేయలేదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డిమీద మోడీకి ఎందుకు అంత ప్రేమ అని నిలదీశారు. కిషన్ రెడ్డి నిస్సహాయుడన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై తమ పార్టీ పునరాలోచనలో పడిందని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

## ముగిసిన ఎంఎల్‌సి నామినేషన్ల పర్వం

- నేడు నామినేషన్ల పరిశీలన
- 13 వరకు ఉపసంహరణకు గడువు
- ఆ తర్వాత అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వెల్లడించనున్న ఇసి



తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి10: రాష్ట్రంలో ఎంఎల్‌ఎ కోటా ఎంఎల్‌సి స్థానాలకు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున ముగ్గురు అభ్యర్థులు అద్దంకి దయాకర్,శంకర్ నాయక్, విజయశాంతి, సిపిఐ తరపున నెల్లికంటి సత్యం నామినేషన్ దాఖలు చేశారు. సోమవారం అసెంబ్లీలో నామినేషన్ వేశారు. నామినేషన్ దాఖలు కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎంఎల్‌ఎలు, సిపిఐ నేతలు హాజరయ్యారు. బిఆర్‌ఎస్ పార్టీ తరపున దాసోజు శ్రవణ్‌కుమార్ నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, తలసాని శ్రీనివాస్, ఇతర నాయకులు పాల్గొన్నారు.సోమవారం(మార్చి 10)తో నామినేషన్ల దాఖలు చేసేందుకు గడువు ముగియనుండగా.. ఒక్క రోజు ముందు కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌తో పాటు సిపిఐ పార్టీలు అభ్యర్థులను ప్రకటించాయి. దీంతో సోమవారం ఆయా పార్టీల ఎంఎల్‌సి అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అభ్యర్థులు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. దీంతో నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయ్యింది. రాష్ట్రంలో ఐదు ఎంఎల్‌ఎ కోటా ఎంఎల్‌సి స్థానాలకు ఈ నెల 20న ఎన్నికలు జరుగనున్నాయి. ఈనెల 29తో ఎంఎల్‌ఎ కోటాలోని 5 ఎంఎల్‌సి స్థానాలు ఖాళీ కానున్న విషయం తెలిసిందే. కాగా, ఐదు స్థానాలకు ఐదు మంది అభ్యర్థులు ఎంఎల్‌ఎల సంతకాలతో నామినేషన్లు దాఖలు చేశారు. ముగ్గురు ఇండిపెండెంట్‌లు ఒక్క ఎంఎల్‌ఎ సంతకం లేకుండా నామినేషన్ వేశారు. మంగళవారం(మార్చి 11) అధికారులు నామినేషన్లను పరిశీలించనున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నామినేషన్లను తిరస్కరించనున్నారు. ఈ నెల 13న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియనుండగా.. ఆ తర్వాత అభ్యర్థులు అధికారికంగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఈసీ వెల్లడించనుంది.



# కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం

**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని పెద్ద కోర్పోల్ కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో రాష్ట్రీయ బాల స్వత కార్యక్రమంలో భాగంగా గురుకులంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి, విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. పాఠశాల ప్రత్యేక అధికారి రజిత ఆధ్వర్యంలో విద్యార్థినులకు వైద్యాధికారి స్వర్ణలత,భవిత,వైద్య బృందం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి, జలుబు, జ్వరంతో బాధపడుతున్న విద్యార్థినీలకు చికిత్స చేసి మందులను పంపిణీ చేశారు. విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు ఉన్నందున విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవడంతో, పాటు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే సిబ్బంది పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# క్రీడల పోటీల వలన క్రీడాకారుల నైపుణ్యాలు మెరుగవుతాయి

- రేగడి చిలకమర్రిలో రేగడి చిలకమర్రి ప్రీమియర్ లీగ్ ప్రారంభం
- ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి
- రేగడి చిలకమర్రి ప్రీమియర్ లీగ్ క్రికెట్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మండల్ బిఆర్ఎస్ నాయకులు



**తొలి అక్షరం/కొందుర్గ్, మార్చ్10:** క్రీడల పోటీల వలన క్రీడాకారులలోని నైపుణ్యాలు మెరుగవుతాయని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. కొందుర్గ్ మండలం లోని రేగడి చిల్కమర్రి గ్రామంలో రేగడి చిల్కమర్రి ప్రీమియర్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలు ప్రారంభమైనవి. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడ నిర్వాహకులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించి సన్మానించారు. క్రీడా పోటీలను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ క్రికెట్ క్రీడల్లో పాల్గొనడం వలన, క్రికెట్ క్రీడను ఆడడం వలన క్రీడాకారులు శారీరక దృఢత్వం పెరిగి, మానసిక సంతులన కలిగి క్రీడాకారులలో ఆలోచన విధానం పెరుగుతుందని అన్నారు. క్రీడల పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి లోపల క్రీడా స్ఫూర్తిని రగిలించారు.ఈ కార్యక్రమంలో తో కొందుర్గు మండలం మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ లు, బంధులాల్, టేకులపల్లి మోహన్ రెడ్డి, నరసింహారెడ్డి, ఖలీల్,ప్రేమ్ కుమార్, ఆంజనేయులు, ఉపసర్పంచ్లు కుమార్, యాదయ్య గౌడ్, దర్గ రాంచెంద్రయ్య, హరిశ్వర్ రెడ్డి, శేఖర్, కిరణ్, వీరేందర్ రెడ్డి, వేణు, శ్రీకాంత్, సందీప్, పి. శేఖర్, సత్యం, పెర్మల్ రెడ్డి, రాములు, ఉమెంతల్ క్రిష్ణ, నర్సిములు, శ్రీకాంత్, శివకుమార్ పాల్గొన్నారు.

# రామగుండం ఎయిర్ పోర్ట్ సాధ్యం కాదు: కేంద్రం

**తొలి అక్షరం/పెద్దపల్లి :** తెలంగాణ రాష్టం పెద్దపల్లి జిల్లా రామగుండంలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేయాలని స్థానిక ఎంపీ గడ్డం వంశీ చేసిన ప్రతిపాదనలపై కేంద్రం స్పందించింది. ఇక్కడ ఎయిర్ పోర్ట్ ఏర్పాటు సాధ్యం కాదు. చుట్టూ కొండలు, ఎయిర్స్ స్పెయ్ ఐఏఎఫ్ ఆంక్షలు ఉన్నాయి. ఇక్కడ గ్రీన్ ఫీల్డ్ ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదు. ఒక వేళ ప్రభుత్వం నుంచి వస్తే పరిశీలిస్తాం' అని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఎంపీ కి రిప్లై ఇచ్చారు.




# ప్రభుత్వ భూమిలో అక్రమ తవ్వకాలు

- నిబంధనలకు పాతర... మట్టి ట్రాక్టర్ల జాతర
- రాత్రింబవళ్లు అక్రమంగా మట్టి తరలిస్తున్న పట్టించుకో ని అధికారులు




**తొలి అక్షరం/పాపన్నపేట మార్చి 10:** పాపన్నపేట మండల పరిధిలో దౌలపూర్ గ్రామ శివారులో ప్రభుత్వ భూమిలో పెద్ద ఎత్తున మట్టి తవ్వకాలు జరుపుతున్న సంబంధిత అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. మండల కేంద్రమైన పాపన్నపేట లో ఒక పెట్రోల్ పంప్ నిర్మాణం కోసం రెండు జెసిబి లతో తవ్వకాలు జరుపుతున్నారు. సుమారు నాలుగు నుండి ఆరు టిప్పర్ల వరకు రాత్రింబవళ్లు నడుస్తున్న కనీసం అటువైపు పోలీస్, రెవెన్యూ అధికారులు కన్నెత్తి చూడడం లేదు. అదే గరీబ్ గాడు ఒక ట్రాక్టర్ మట్టి తీస్తే ట్రాక్టర్ సీజ్ చేసే రెవెన్యూ, పోలీస్ అధికారులు ఏమి చేస్తున్నారంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఎక్కడైనా మట్టి తవ్వకాలు జరపాలంటే కచ్చితంగా మైనింగ్ శాఖ తోపాటు రెవెన్యూ అధికారుల పర్మిషన్ తప్పనిసరి. ఇలాంటివి ఏవి లేకుండా పెద్ద ఎత్తున ప్రభుత్వ భూమిని బడ వ్యాపారులు గుల్ల చేస్తున్న సంబంధిత అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. ఈ విషయమై పాపన్నపేట తహసిల్దారును వివరణ కోరగా తమ దృష్టికి ఇప్పుడే వచ్చిందని వెల్లడించారు.

# జెఏసీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు

- జెఏసీ షాద్ నగర్ తాలూకా అధ్యక్షులు ఎం. జనా ర్ధన్




**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చ్10:** ప్రచురణ నిమిత్తమై! భారత దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులుగా ఎన్నో సమస్యలు ఎదుర్కొని అణగారిన వర్గాలకు కులాలకు మహిళలకు చదువు నేర్పిన గొప్ప యోధురాలు సావిత్రిబాయి పూలే. జ్యోతిబా పూలే మార్గంలో నడుస్తూ నాటి కట్టుబాట్లకు వ్యతిరేకంగా మహిళల చదువుకు నడుము కట్టిన గొప్ప మహిళ, అలాంటి మహిళను గౌరవిస్తూ నేటి మహిళలు కూడా ఆమె మార్గాన్ని అనుసరించి చదువురాని వారికి చదువు నేర్పడానికి ముందుకు రావలసిన అవసరం ఎంతో ఉందని జెఏసి నాయకుడు, షాద్ నగర్ తాలూకా అధ్యక్షులు ఎం. జనార్ధన్ సావిత్రిబాయి పూలే కి పూలమాలతో నివాళులర్పించారు.జెఏసి అగ్రికల్చర్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ, బీసీలలో ఇంకా చైతన్యము రావడం లేదని తమ వర్గానికి చెందిన బీసీలు సావిత్రిబాయి పూలే, జ్యోతిరావు పూలే లాంటి గొప్ప వ్యక్తులను స్మరించుకోవడానికి ముందుకు రావాలని చైతన్యం కావాలని తెలియజేశారు. ఇంకా అర్జున్ కుమార్ ఎం నరసింహులు, గోర్ల రాము, రవీంద్రనాథ్ జి, పురుషోత్తం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు చెన్నయ్య, బస్వమప్ప, రాజేష్ గౌడ్, మాణిక్యం, జగదీష్, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు

- తరతరాలకు తరగని స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే
- సావిత్రిబాయి ఆశయ సాధనకు కృషి చేద్దాం
- ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్

**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చ్10:** తరతరాలకు తరగని విద్యాప్రదాత ,సావిత్రిబాయి పూలే జీవితం, కృషి భారతీయ సమాజంలో సమానత్వం, విద్య, మహిళా హక్కుల కోసం నిలిచిన మైలురాయిగా నిలిచాయని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ అన్నారు. మండల కార్యాలయం ఎదుట సావిత్రిబాయి జయంతిని పురస్కరించుకున్న సందర్భంగా పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు . ఆనాటి ఆ కాలంలో ఎదుర్కొన్న కష్టాలు, విపత్కర పరిస్థితులను అధిగమించి బడుగు, బలహీన వర్గాలకు విద్యా జ్యోతిగా వెలిగిందన్నారు.నేటి యువత సావిత్రిబాయి ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత ఆవశ్యకత ఉందన్నారు.అసమానతలను తొలగించి, సమాన హక్కులు కల్పించే దిశగా యువత దూకుడుగా ముందుకు రావాల్సి ఉందన్నారు. ముఖ్యంగా, మహిళా సాధికారత, విద్యా ప్రాముఖ్యతను ప్రచారం చేయడం, ఆచరణలోకి తేవడం ఆమెకు నిజమైన గౌరవ నివాళి అర్పించిన వాళ్ళం అవుతామని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ స్పష్టం చేసారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ సహాయ కార్యదర్శి సాయి చావాన్, ప్రకాష్,ముకేశ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



# 25 శాతం రాయితీతో ఎల్ఆర్ఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- తెలంగాణ రాష్ట్ర టీయూఎఫ్ఐడిసి కార్పోరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మార్చి10:** లే అవుట్ ల క్రమబద్ధీకరణ పథకంలో 25 శాతం రాయితీతో ఎల్ఆర్ఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ తెలంగాణ రాష్ట్ర టీయూఎఫ్ఐడిసి కార్పోరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం రంగారెడ్డి జిల్లాలోని సరూర్ నగర్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 25 శాతం రాయితీ కల్పిస్తూ ఎల్ఆర్ఎస్ ప్లాట్ రిజిస్ట్రేషన్ పై అవగాహన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టీయూఎఫ్ ఐడిసి కార్పోరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....గత నాలు గెళ్ళుగా పెండ్లింగ్ లో ఉన్న ప్లాట్ లకు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కలిపించిందని తెలిపారు. మార్చి 31లోపు ఈ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఎల్ఆర్ఎస్ ఫీజు లో రాయితీ కల్పించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే..స్ఫూర్తి ప్రదాత..

- టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘ శ్రీనివాస్..



**తొలి అక్షరం/నెల్లికుదురు, మార్చి 11:** భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయు రాలుగా సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి పూర్తిగా దాతగా నిలిచారని టి పి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి సంఘ శ్రీనివాస్ కొనియాడారు. సోమవారం టి పి టి ఎఫ్ నెల్లికుదురు మండల శాఖ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు.టిపిటిఎఫ్ నెల్లికుదురు మండల శాఖ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సంగ శ్రీనివాస్ మాట్లాడుతూ, భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళా లోకానికి స్ఫూర్తి ప్రదాత, కులమతాలకు అతీతంగా నాటి సమాజానికి విద్యా, విజ్ఞానం అందించిన మహనీయురాలు , అసమానతలు లేని సమాజ నిర్మాణం కొరకు పోరాటం చేసిన సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని వారు తన 66 వ ఏట 1897 మార్చి 10న సామాజిక సేవలో తుది శ్వాస విడిచారు.వారి జీవన విధానం నేటి మహిళాలోకానికి స్ఫూర్తిదాయకమని తెలియ జేస్తూ,వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బి .శ్రీనివాస్, ఉపాధ్యక్షురాలు కే. పద్మావతి ,హరినాథ్, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# న్యూ పవర్ కుంఫు అకాడమీ ద్వారా స్వరక్షణ, యుద్ధ నైపుణ్యం సాధ్యం

- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- కొత్తూరులో నిర్వహించిన ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ కరాటే చాంపియన్ షిప్ విజేతలకు బహుమతులను ప్రధానం చేసిన అంజయ్య యాదవ్
- న్యూ పవర్ కుంఫు అకాడమీ మాస్టర్స్ బాలరాజ్ అహ్మద్ ఖాన్



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చ్10:** న్యూ పవర్ కుంఫు అకాడమీ ద్వారా స్వరక్షన, యుద్ధ నైపుణ్యం పెంపొందుతుందని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. ఆదివారం కొత్తూరు మండల కేంద్రంలో నిర్వహించిన ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో గెలుపొందిన న్యూ పవర్ కుంఫు అకాడమీ విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసిన అనంతరం మాట్లాడారు. ప్రాచీన కాలం నాటి నుంచి కుంఫు మరియు కరాటే తో మానవునికి సంబంధాలు ఉన్నాయని, ఒక్కో దేశంలో ఒక్కో పేరుతో కుంఫు మరియు కరాటే లో శిక్షణ పొందుతుంటారని చెప్పారు. నేటితనం చిన్నారులు, యువత కచ్చితంగా కుంఫు మరియు కరాటే లో ప్రావీణ్యం ఉండాలని, చదువుతోపాటు కుంఫులో కూడా శిక్షణను పొందాలని సూచించారు. కుంఫు మరియు కరాటే పై వివిధ ప్రాంతాలలో, గ్రామాలలో శిక్షణ ఇవ్వడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా బాలబాలికలు ఈ విద్యలో శిక్షణ పొందుతే స్వీయ రక్షణ తో పాటు సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించుకోవచ్చని తెలిపారు. కొత్తూరు మండల కేంద్రంలో కుంఫు మరియు కరాటే పోటీలో నిర్వహించడం సంతోషకరమని, నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్, ఎమ్మె సత్యనారాయణ, నతరాజ్, కౌన్సిలర్లు రాజేందర్ గౌడ్, యాదయ్య, బాలరాజు, శ్రీశైలం, రవి నాయక్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే




**తొలి అక్షరం/పాపన్నపేట మార్చి 10:** మండల పరిధిలోని ముద్దాపూర్ గ్రామంలో నిర్వహించిన పోచమ్మ గుడి ఆలయ ఉత్సవాల్లో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సోమవారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.నిర్వాహకులు ఆయనను సత్కరించారు.సీతానగర్ లో బీరప్ప జాతరలో పాల్గొన్నారు.ఆయన కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు గోవింద్ నాయక్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీకాంతప్ప, నాయకులు ప్రశాంత్ రెడ్డి, నరేందర్ గౌడ్, శ్రీనివాస్, గౌస్, నాని, తదితరులున్నారు.

## ఉపాధ్యాయుడి ఊదారత్వం




**తొలి అక్షరం/పాపన్నపేట, మార్చ్ 10:** మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలోపదో తరగతి చదువుతున్న విద్యార్థులకు అదే పాఠశాలలో పనిచేస్తున్న భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు యాదయ్య పరీక్ష ప్యాడ్ లను పంపిణీ చేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. పాఠశాలలో 120 మంది పదో తరగతి విద్యార్థులు ఉండగా వారందరికీ పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, కంపాక్స్ తదితర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, వెంకటేశం, రమేష్, మోహన్ రావు, వేణుగోపాల్ రెడ్డి, నర్సింలు, రియాజ్, కృష్ణ కాంత్, రవికాంత్ విశ్వనాథ్, పద్మ ఇందిరా, రజిత తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మను దర్శించుకున్న శ్రీపాల్ రెడ్డి



**తొలి అక్షరం/పాపన్నపేట మార్చి 10:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గామాతను ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలుపొందిన శ్రీపాల్ రెడ్డి సోమవారం దర్శించుకున్నారు.వారికి ఆలయ సిబ్బంది స్వాగతం పలికారు.అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆలయ మర్యాదలతో సత్కరించారు.ఆయన వెంట పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, సంఘం నాయకులు, తదితరులున్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



**తొలి అక్షరం/పాపన్నపేట మార్చి 10:** అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల ఆలయ సమీపంలో అటవీ ప్రాంతంలో సోమవారం చోటుచేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు... సంగారెడ్డి జిల్లా తొగర్ పల్లికి చెందిన గౌరెల్లి వినోద్ రెడ్డి (33) వంట మనిషి పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.ఈనెల 7న ఇంట్లో నుండి బయటకు వెళ్లారు.తిరిగి ఇంటికి రాలేదు. ఈ క్రమంలో సోమవారం ఏడుపాయల అటవీ ప్రాంతంలో ఓ వ్యక్తి మృతదేహం ఉందని పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా మృతి చెందింది వినోద్ రెడ్డిగా గుర్తించారు. మృతదేహం తలకు బలమైన గాయం ఉండడంతో అనుమానాస్పద మృతిగా మృతుడి అన్న విష్ణువర్ధన్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.



# మండల కేంద్రంలో అంగడి వేలం పాట

- అంగడి వేలం ఆదాయం రూ.16 లక్షల.55వేలు



**తొలి అక్షరం/నరసింహుల పేట మార్చి 10:** గ్రామపంచాయతీ ప్రతి శనివారం నిర్వహించబడు అంగడి పశువుల రహదారి మేకలు గొర్రెలు రహదారి సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో అంగడివేలం పాట మండల ఎంపీటీవో కిన్నెర యాకయ్య. పంచాయతి కార్యదర్శి వెంకటేశ్వర్లు సమక్షంలో అంగడి వేలం పాట నిర్వహించారు వేలం పాట నిర్వహించగా మండలంలోని కౌసల్యా దేవి పల్లి గ్రామానికి చెందిన కొత్త వెంకన్న అంగడి వేలం పాట 16 లక్షల 55 వేల రూపాయలు కైవసం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు అనంతరం ఎంపీడీవో యాకయ్య మాట్లాడుతూ 1-4-2025 నుండి 31-03-2026 ఒక సంవత్సరం పాటు ఉంటుందని ఆయన తెలిపారు ప్రతి శనివారం జరిగే అంగట్లో చిరు వ్యాపారులకు 60 రూపాయలు కూరగాయల వ్యాపారులకు 60 రూపాయలు గొర్రెలకు ఆవులకు పశువులకు వంద రూపాయలు తీసుకోవాలని ఎంపీడీవో తెలిపారు వీటి కంటే ఎక్కువ డబ్బులు తీసుకుంటే చర్యలు తప్పవని ఆయన అన్నారు మాకు సమాచారం వస్తే అంగడి పాడిన పాట క్యాన్సల్ చేస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మహబూబాద్ జిల్లా నుండి వివిధ మండలాలు పాటకు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో కారోబార్ రమేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మిర్చి రైతు పరిస్థితి ఆగమ్య గోచారం

- మిర్చికి క్వింటాల్ 25 వేలు ధర ప్రకటించాలి .. • నష్టపోయిన రైతులను ఆదుకోవాలి: బిఆర్ఎస్ జిల్లా నాయకులు బండి రమేష్



**తొలి అక్షరం/నరసింహుల పేట 10 మార్చి:** మిర్చి పండించిన రైతు క్వింటాల్ రేటు పూర్తిగా పడిపోవడంతో రైతు పరిస్థితి అగమ్య గోచరముగా తయారైలా దుతున్నాడు. బిఆర్ఎస్ జిల్లా నాయకులు బండి రమేష్ తొలి అక్షరం మీడియాతో సోమవారం ఆయన మాట్లాడుతూ,రైతు పండించిన మిర్చి పంటను పరిశీలించినట్లయితే ఎకరా పెట్టుబడి సుమారు లక్ష అరవై వేలు కాగా అట్టి పంటలకు వివిధ రకాల వైరస్ లు మచ్చ తెగులు రావడంతో మిర్చి రైతులు ఆర్థికంగా నష్టపోయారని అన్నారు మిర్చి పండించిన రైతులు మార్కెట్లో "అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి" అనే చందంగా తయారై యిందని వారు ఎద్దేవా చేశారు.రైతులు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గమనించి క్వింటా మిర్చి ధర 11,500 ప్రకటించడం కంటే క్వింటా మిర్చి ధర 25000 ప్రకటించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రైతే రాజు అని చెప్పుకుంటూ రైతుల నడ్డి విరుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల చూపుతున్న నిర్లక్ష్య వైఖరిని వ్యతిరేకించాలని మిర్చి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రణయ్ హత్య కేసులో న్యాయం గెలిచింది

- కుల దురహంకారులకు కనువిప్పు కలగాలి.. • తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు వెలిశాల శ్యామ్ మహర్



**తొలి అక్షరం/పెద్దవంగర,మార్చి 10:** 2018 సం.లో కోటి రూపాయలు సుపారీ ఇచ్చి మారుతిరావు అత్యంత కిరాతకంగా ప్రణయ్ ను హత్యగావించాడు.పెరుమాళ్ళ ప్రణయ్ హత్య కేసులో నల్గొండ జిల్లా కోర్టు ఒకరికి ఉరిశిక్ష మరో ఆరుగురికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ ఇచ్చిన తీర్పును స్వాగతిస్తుందని .ఈ తీర్పుతో కుల దురహంకారులకు కనువిప్పు కలగాలని న్యాయం గెలిచిందని సోమవారం నల్గొండ జిల్లా కోర్టు ప్రణయ్ హత్య కేసులో న్యాయం గెలిచిందని అన్నారు.2018లో వైశ్య కులానికి సంబంధించిన అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడని పెరుమాళ్ళ ప్రణయ్ అనే మాల కులానికి చెందిన దళిత యువకుడిని అత్యంత కిరాతకంగా కోటి రూపాయలు ఇచ్చి హత్యగావింపజేసిన మారుతి రావు 2020లో ఆత్మహత్య చేసుకున్నాడని మిగిలిన ఏడుగురు నిందితులలో ఏ2 శర్మకు ఉరిశిక్షతోపాటు మరో ఆరుగురికి జీవిత ఖైదు విధించి ఇచ్చిన తీర్పును సంపూర్ణంగా స్వాగతిస్తుందన్నారు.ఈ తీర్పు తర్వాత ప్రణయ్ కుటుంబానికి అమృత కి బాలస్వామికి పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో 128 కుల దురహంకార హత్యలు జరిగాయన్నారు, మొన్నటికి మొన్న సూర్యాపేటలో వడ్లకొండ కృష్ణ ను హత్యచేసారని,నల్గొండ జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పు మిగిలిన చోట్ల హత్యలు చేసిన కుల దురహంకారులకు కనువిప్పు కలగాలన్నారు కుల దురహంకారులను పౌర సమాజం ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండించాలన్నారు. నాడు మారుతిరావుకు మద్దతుగా అంతకులకు అండగా నల్గొండలో ప్రదర్శన చేసిన మతోన్మాదుల వైఖరి ని ఖండించాలన్నారు. రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా చూడాలని కోరారు ఈ తీర్పు వెలువడిన తర్వాత నిందితుల తరపున ఉన్న బంధువులు గాని,ప్రణయ్ కుటుంబానికి ప్రాణ నష్టం తలపెట్టే ప్రమాదం ఉందన్నారు. జిల్లా పోలీసులు పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని వారు కోరారు. ఈ పోరాటంలో అమృత కు అండగాఢిల్లీ నుంచి పార్లమెంటు సభ్యులను రప్పించిందన్నారు. ఈ పోరాటంలో న్యాయం వైపు బాధితుల తరపున నిలబడ్డ న్యాయవాదులకు పోలీసులకు మీడియాకు పాటు పోరాటంలో నిలబడ్డ సామాజిక సంఘాల కృతజ్ఞతలు తెలియజేస్తుందన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధి

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్





**తొలి అక్షరం/నరసింహుల పేట మార్చి 10:** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే డోర్నకల్ నియోజకవర్గంలో అన్ని వ్యవస్థలలో అభివృద్ధి జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జినుకల రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో చౌరస్తాలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం డోర్నకల్ నియోజకవర్గానికి 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ల మంజూరు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ప్రజా పాలన వర్ధిల్లాలని కార్యకర్తలు నినదించారు.. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నాడు ఏకలవ్య గురుకుల పాఠశాల తో పాటు వివిధ సంక్షేమ వసతి గృహాలు ఏర్పాటు చేయడంలో డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్తిగా సఫలీకృతమైందని నియోజకవర్గ%శీ% అభివృద్ధి చెందిందంటే నాడు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి తరుణంలో నేడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి బాటలో నడుస్తుందని వారు ప్రభుత్వాన్ని కొనియాడారు. ఇప్పటికైనా జూట మాటలు ఆపి కేటీఆర్ కెసిఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి పనితనం ఏంటో నేర్చుకోవాలని తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ను ఆగం చేసి అగమ్య గోచరంగా మార్చిన ఘనత కేవలం కల్వకుంట్ల కుటుంబానికి చెందుతుందని వారు విమర్శించారు.. ప్రభుత్వం అప్పుల్లో ఉన్న కూడా నేడు మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజల కోసమే ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నారని వారి పేర్కొన్నారు. త్వరలోనే నర్సింహులపేట మండల కేంద్రాన్ని మోడల్ గ్రామంగా మారుస్తామని కోటి రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులు రామకృష్ణ సీనియర్ నాయకులు అలవాల శ్రీనివాస్ గుండాల బిక్షం ఎర్ర రవి పెద్ద మముల యకన్నా,దూరు యకయ్య కొంపల్లి యకన్న రవీందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమి రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు చిర్ర సతీష్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ యాదవ్ వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పలయ్య మధుకర్ రెడ్డి వీరన్న అవిలయ్య వెంకన్న గడిపల్లి శ్రీను అనిల్ రమేష్ వీరన్న అనిల్ మల్లయ్య రాజేష్ రాజేందర్ యూత్ కాంగ్రెస్ నాయకులు కాస యాకాన్న ఉపేందర్ గౌడ్ నిమ్మల శ్రీనివాస్ జాతంగి లింగన్న యాదవ్ ముఖేష్ మెరుగు నరేష్ ప్రవీణ్ రాజు రాంరెడ్డి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలు అదిశక్తి కావాలంటే కరాటే ఒక్కటే మార్గం

- ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య



**తొలి అక్షరం/దంతాలపల్లి మార్చి 10:** మహబూబాబాద్ జిల్లా, దంతాలపల్లి మండలం,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్లలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన ఝూన్సీ లక్ష్మి భాయి సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రాం కరాటే శిక్షకురాలు రమ్య కరాటేలో ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు గ్రీన్ బెల్ట్ ,ఆరేంజ్ బెల్ట్ ఇవ్వడం జరిగింది. గ్రీన్ బెల్ట్ విద్యార్థులు నిఖిత, సింధు, మనస్విని మరియు ఆరెంజ్ బెల్ట్ విద్యార్థులు సువార్త, కీర్తన, అయోషా బేగం, నంధిత, రేవతి తదితరులకు సంబంధిత సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న సమాజంలో అడపిల్లలు తమకు తాము రక్షించుకోవలసిన అవసరం ఉందని, అమ్మాయిలు అన్ని రంగాల్లో ముందు ఉండి ఎదుగుతున్న క్రమంలో వచ్చే ప్రమాదాలనుండి రక్షణ పొందాలంటే, ఆడపిల్లలు అదిశక్తి కావాలంటే కరాటే ఒక్కటే మార్గమని వివరించారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, స్వప్న, రమేష్, సునీత, ప్రేమ్ కుమార్, రామయ్య, సాయికుమార్, రోషిణి, యాక స్వామి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా చెట్లుకు చదును

- ఎండి పోకుండ పెరగాలని నీళ్లు పోసిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య


**తొలి అక్షరం /నెక్కొండ మార్చి 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో నాడు నాటిన మొక్కలు ఈ ఎండాకాలంలో చెట్లు ఎండిపోకుండ ఏపుగా పెరగడానికి సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా గ్రీన్ ఇండియా చాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య చెట్లకు సంరక్షణ చేసి నీళ్లు పోయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, " పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు "చెట్లను మనం కాపాడితే చెట్లు మనందరినీ రక్షిస్తాయి అన్నారు. ఈ చెట్లు ఫలవృక్షంలు కావాలని మానవాళి పశుపక్షాదులకు ఫలంలు అందించాలని, భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రంగారావు, ఉపాధ్యాయులు ఇక్బాల్ ఖాన్, రమేష్,లక్ష్మణ్,వినయ్, కుమార్ వెంకటేశ్వర్లు, నర్సయ్య, ఐలయ్య, రంజిత్ కుమార్,ప్రశాంత్,పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు రంగారావు మాట్లాడుతూ వన ప్రేమికుడు గా చేసే సామాజిక సేవా భావం ను మెచ్చుకొని నల్లగొండ సమ్మయ్యను అభినందించారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే కి ఘన నివాళులర్పించారు.



# అంగడి వేలంలో గోల్ మాల్

● పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యమా... ● అంగడి వేలం పాటలో ఒకరు పాడింది వేరేటోళ్లు ● ఇంత నిర్లక్ష్యం అయితే ఎలా ● పట్టింపులేని ప్రభుత్వ అధికారులు. ● పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ఆగ్రహం





**తొలి అక్షరం/నరసింహుల పేట మార్చి 10:** నర్సింహులపేట ప్రతి శనివారం వారంతపు సంత నిర్వహణ2025-2026 కొరకు సోమవారం నాడు నిర్వహించిన వేలంపాటలో పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం వహించిన తీరు పలు విమర్శలకు దారి తీస్తుంది, మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో కిన్నెర యాకయ్య, పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ కారోబార్ రమేష్ ల సమక్షంలో మండల కేంద్రంలో ఒక సంవత్సరం వారాంతపు సంత వేలంపాటకు ఆసక్తి కలవారు 50వేల రూపాయల రుసుము చెల్లించి అంగడి వేలం పాటలో పాల్గొనాలని సూచించగా, 15 మంది సభ్యులు 50వేల రూపాయలు ధారావతు చెల్లించి అంగడి వేలంలో పాల్గొన్నారు, అందులో పేరు లేని వ్యక్తి కొత్త వెంకటయ్య తండ్రి రామచంద్రయ్య గ్రామం కౌసల్యదేవిపల్లి కి చెందిన వ్యక్తి 16 లక్షల 55వేలకు దక్కించుకున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శిని వివరణ అడగగా పొంతన లేని సమాధానం చెబుతూ ఇష్టా రీతిగా మాట్లాడిన తీరు విష్మయానికి గురిచేస్తుంది. వివిధ గ్రామాల నుంచి అంగడి వేలంలో పాల్గొన్న వ్యక్తులు 50 వేల ధారావతు చెల్లించి, వేలంలో పాల్గొనగా, పాటదక్కించుకున్న వ్యక్తి పేరు ధారావతు చెల్లించిన లిస్టులో పేరు లేకపోవడం, ఆ వ్యక్తి అంగడి వేలం దక్కించుకోవడంపై అధికారుల తీరుపై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అంగడి వేలం గోల్ మాల్ పై సంబంధిత ప్రభుత్వ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరపాలని మండల ప్రజలు కోరుతున్నారు

# బీసీ సేన ఆధ్వర్యంలో సావిత్రి పులేకు ఘన నివాళి

● బీసీల గౌరవానికి సావిత్రి ఫూలే మార్గదర్శి బీసీ సేన కార్యచరణ నడిపించాలి



**తొలి అక్షరం/షాద్ నగర్, మర్చి10:** షాద్ నగర్‌లో బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుల ప్రశాంత్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకుని ఘన నివాళులు అర్పించారు. సావిత్రిబాయి పూలే ఆడబిడ్డల విద్య, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన తొలి మహిళా సమాజ సేవకురాలు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ - నేడు బీసీలకు సముచిత స్థానం దక్కాలంటే, మనందరం ఐక్యంగా పోరాడాలి. బీసీ సామాజం ఓటు బ్యాంక్ మాత్రమే కాదు, దేశానికి మార్గనిర్దేశం చేసే శక్తి అని స్పష్టం చేశారు.సావిత్రిబాయి ఆశయాలను కొనసాగిస్తూ, బీసీల హక్కుల కోసం బీసీ సేన మరింత బలంగా కార్యాచరణ చేపట్టాలని నాయకులు ప్రతిజ్ఞ చేశారు. బీసీ సామాజం రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని, బీసీలకు న్యాయం జరిగే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.బీసీల ఐక్యతే మన బలం - బీసీ సేన ముందుకు సాగాలి! ఈ కార్యక్రమంలో బీసీ సేన నియోజక వర్గ అధ్యక్షుడు కత్తి చంద్ర శేఖరప్ప, మహిళా అధ్యక్షులు బాస వరలక్ష్మి,పరుఖ్ నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్, టౌన్ ప్రధాన కార్యదర్శి మల్కాపురం రవి,అసెంబ్లీ యువజన ఉపాధ్యక్షులు శివ ముదిరాజ్, 18 వార్డ్ అధ్యక్షులు సురేందర్ గౌడ్, మహిళా ప్రధాన కార్యదర్శి అవుసుల సౌజన్య,ప్రచార కార్యదర్శి మమత పద్మశాలి,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న స్వామి జాతర మహెూత్సవాలలో పాల్గొన్న పలుమారు మల్లే ష్ యాదవ్

**తొలి అక్షరం/కోరుట్ల మార్చి 10:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో యాదవుల కుల దైవ మైన మల్లన్న స్వామి జాతర శ్రీకృష్ణ యా దవ సంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఆదివారం రోజున యాదవులు ప్రతి ఇంటి నుండి బోనాలు తీసి మల్లన్న స్వా మికి సమర్పించారు సోమవారం రోజున నిర్వహించిన అన్నదాన కా ర్యక్రమంలో ముఖ్య అతిధులుగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు పలుమారు మల్లే ష్ యాదవ్ మరియు జిల్లా యూత్ అధ్యక్షులు రెబ్బటి రాజశేఖర్ యా దవ్ లు పాల్గొని కులదైవం అయిన మల్లన్న స్వామిని దర్శించుకొని కు ల బంధువులందరిని చల్లగా చూ డాలని మల్లన్నస్వామిని వేడుకోని అన్నదాన కార్యక్రమంలో పాల్గొ నడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేష్ యాదవ్ టీ పీ సీ సీ షోషల్ మీడి యా కో కన్వీనర్ కట్ట మనోజ్ యా దవ్ మండల నాయకులు రెబ్బస్ మధు యాదవ్ ముక్కెర శ్రీనివాస్ యాదవ్ బైర మనోజ్ యాదవ్ ము క్కెర సతీష్ యాదవ్ అశోక్ యా దవ్ మల్లేష్ యాదవ్ రమేష్ యా దవ్ మరియు శ్రీకృష్ణ యాదవ సం గ సభ్యులు మరియు యూత్ స భ్యులు పాల్గొనడం జరిగింది.



# బదిలీపై వెళ్తున్న సీపీఎం శ్రీనివాస్‌కి ఘనంగా వీడ్కోలు



**తొలి అక్షరం/రామగుండం కమిషనరేట్: మార్చి 10:** పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో బదిలీ పై వెళ్తున్న సీపీ ఎం. శ్రీనివాస్ కు పోలీసులు గౌరవ వందనం, గజమాలతో సత్కరించి వాహనంలో సీపీ ని హెడ్ క్వార్టర్స్ గేట్ వరకు కమీషనరేట్ పోలీసు అధికారులందరూ సిబ్బంది ప్రత్యేక వాహనం కు ఏర్పాటు చేసిన తాడును లాగి సాదరంగా వీడ్కోలు పలికారు. బదిలీ పై వెళ్తున్న సీపీ మాట్లాడుతూ.... రామగుండం పోలీస్ కమీషనరేట్ లో పని చేసిన సమయం, చేసిన కార్యక్రమాలు మరువలేనివని ఎంతో తృప్తి నీ ఇచ్చాయని తెలియజేశారు. 13 నెలలపాటు చేసిన సమయంలో సహకరించిన పోలీసు అధికారులు, సిబ్బందికి, సీపీఓ సిబ్బందికి ప్రతి ఒక్కరికి సీపీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# పసుపుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే మద్దతు ధర ప్రకటించాలి: ఎమ్మెల్యే సంజయ్



**తొలి అక్షరం/కోరుట్ల మార్చి 10:** మెట్ పల్లి పట్టణంలోని మార్కెట్ యార్డును సోమవారం ఎమ్మెల్యే సంజయ్ సందర్శించారు.ఆయన మాట్లాడుతూ పసుపుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే మద్దతు ధర ప్రకటించాలని కోరు తూ రైతులు మంగళవారం చేస్తు న్న ధర్నాకు ప్రతి ఒక్క రైతు అన్ని పార్టీలకు అతీతంగా ధర్నా లో పా ల్గొనాలని ఎమ్మెల్యే కోరారు.ఓట్ల కో సం రైతులను మోసం చేస్తూ పద విలు తీసుకొని పబ్బంగడుపుతు న్న నాయకులని నిలదీయాలని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల సమ యంలో వచ్చే సీజన్ లో పసుపు రైతులు కోటీశ్వరులు కాబోతున్నా రని విచ్చల విడిగా అబద్దాలు మా ట్లాడిన నాయకులు ఇప్పుడు రై తులకు సమాధానం చెప్పాలనీ డిమాండ్ చేసారు బోర్డు పేరుతో కేంద్ర ప్రభుత్వం 15 వేల రూపా యల మద్దతు ధర అని కాంగ్రెస్ ప్రభుత్వం రెండు పార్టీలు ఓట్ల కో సం పసుపు రైతులను మోసం చే సాయని మండిపడ్డారు. బిఆర్ఎస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# తొమ్మిదో వార్డు పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**తొలి అక్షరం/కోరుట్ల మార్చి 10:** మెట్‌పల్లి తొమ్మిదో వార్డు పద్మ శాలి సేవా సంఘం నూతన అధ్యక్ష కార్యవర్గం సోమవారం ఏక గ్రీవంగా ఎన్నిక జరిగింది.నూతన అధ్య క్షులుగా మాసపత్రి భూపతి ఉపాధ్యక్షులుగా గుంటుక హనుమాన్లుకార్యదర్శిగా చిలివేరి శ్రీనివాస్ కో శాధికారిగా ప సునూరి ఆనందు ప్ర చార కార్యదర్శిగా పొన్న భూపతి గౌరవ అధ్యక్షులుగా రాంపల్లి రమే ష్ సంకు గంగాధర్ సలహాదారులు అంజయ్య జ్ఞానేశ్వర్ చాట్ల గణేష్ సుధాకర్ రాధా స్వరూప కార్యవర్గ సభ్యులుగా రమేష్ నరేష్ సంతోష్ సుదర్శన్ శ్యామ్ విక్రం మోహన్ మ ధు శ్రీనివాస్ నాగేషు ఏకగ్రీవంగా ఎ న్నికైనారు వీరిని సంఘ సభ్యు లు అభినందించి సన్మానం చేశారు. త మను ఏకగ్రీవంగా ఎన్ని కకు సహకరించిన సంఘ సభ్యులకు కృతజ్ఞ తలు తెలిపారు.

# డీజిఎఫ్‌ఆధ్వర్యంలో జర్నలిస్టుల గర్జన

**తొలి అక్షరం/మంచిర్యాల: మార్చి 10:** వర్కింగ్ జర్నలిస్టుల ందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వడంతోపాటు అక్రమ కేసులను ఎత్తివేయాలంటూ డీజేఎఫ్ జర్నలిస్టుల గర్జన మంచిర్యాల జిల్లా కేంద్రంలో 19.03.2025 బుధవారం నాడు పెద్ద ఎత్తున సభ నిర్వహిస్తోంది.ఈ గర్జనకు డీజేఎఫ్ మండల,జిల్లా,రాష్ట్ర,జాతీయ నాయకులంతా తప్పక హాజరై సభను విజయవంతం చేయాల్సిందిగా ఆహ్వానం. మంచిర్యాల జిల్లా డీజేఎఫ్ రాష్ట్ర నాయకులంతా నిర్వహించే ఈ గర్జనను విజయవంతం చేసుకోవడాకి అందరూ ఐకమత్యంగా కలిసి సభను గ్రాండ్ సక్సెస్ చేయాల్సిందిగా పలువురు డీజిఎఫ్ నాయకులు కోరారు




# మల్లయ్య నగర్ కాలనీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**తొలి అక్షరం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి,మార్చి 10:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 23వ డివిజన్ లోని మల్లయ్య నగర్ కాలనీలో అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమంలో 50 మంది మహిళలు పాల్గొని ఆటపోటీలు అడారు.అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మనదేశంలో పురుషాధిక్య సమాజపు సంకెళ్లను తెంచి తొలి అడుగువేసిన మహిళ యొక్క పాత్ర ఎంతో విశిష్టమైనదని తెలిపారు.భారత స్త్రీ ప్రపంచ స్త్రీలందరికీఆదర్శవాదిగా నిలుస్తోందన్నారు రాజకీయ వేత్తలుగా,శాసనకర్తలుగా, శాస్త్రవేత్తలుగా, విమాన చోదకులుగా,అంతరిక్షంలో వ్యోమగాములుగా, న్యాయవాదులుగా, వైద్యులుగాఅన్ని రంగాల్లో స్త్రీలు ముందడుగు వేస్తున్నారని కోనియాడారు.ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు పెద్ద ఎత్తున్న పాల్గోన్నారు.

# నేటి ఆరె కటికల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

● తెలంగాణ ఆరెకటిక సేవాసమితి అధ్యక్షులు కళ్యాణ్ కార్ ఈశ్వర్ చౌదరి



**హైదరాబాద్, మార్చి 10 (తొలి అక్షరం) :** నేడు(మంగళవారం) 11 తేదీ సాయంత్రం 4.గం.లకు రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ఆరే కటిక సంఘం నాయకులు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకోలేకార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించే ఆరె కటికల ఆత్మీయ సమ్మేళణానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలంగాణ ఆరెకటిక సేవా సమితి అధ్యక్షులు కళ్యాణ్ కార్ ఈశ్వర్ చౌదరి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కులాభివృద్ధిని ఆకాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ సమావేశానికి రాష్ట్ర నలు మూలల నుంచి స్వచ్ఛందంగా తమ బాధ్యతను గుర్తెరిగి కుల జంటలుగా పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తదితర రాజకీయ ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఓ నిండు సభలో సీఎం ఆరెకటికల అభివృద్ధి, సమస్యలను తమ దృష్టికి తేవాలని సూచించడం గొప్ప శుభ పరిణామం అని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అరకటికల అభివృద్ధి కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఇది కేవలం కుల సంఘం సమావేశం అని, రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా కుల అభివృద్ధికి ఐకమత్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని అన్నారు. పలు డిమాండ్లతో 11వ తేదీన జరగనున్న సమావేశానికి కొందరు పార్టీ మీటింగుగా రంగు పూస్తున్నారని, అది కేవలం తమ కులానికి సంబంధించిన సమావేశంగా గుర్తించాలని పేర్కొన్నారు.

# కేర్ హాస్పిటల్స్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**హైదరాబాద్, మార్చి 10 (తొలి అక్షరం) :** బంజారాహిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. మహిళల బలాన్ని, సాధనలను గౌరవిస్తూ ఆసక్తికరమైన ప్రదర్శనలు, చర్చా కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా సరోజినీ నాయుడు, సానియా మీర్జా, సుష్మితా సేన్, పీవీ సింధు వంటి ప్రముఖ మహిళలకు అంకితమైన ప్రదర్శనలను ఆవిష్కరించారు. అదేవిధంగా, తెలంగాణ గ్రామీణ మహిళల గౌరవార్థం 10 అడుగుల తెలంగాణా గ్రామీణ మహిళ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా సినీ దర్శకురాలు బివి.నందినీ రెడ్డి, పద్మశ్రీ డా.మంజుల అనగాని(క్లినికల్ డైరెక్టర్, కేర్ వత్సల్య), ఐపీఎస్ అధికారి ఎస్.రష్మి పెరుమాళ్(డీసీపీ, నార్త్ జోన్), సినీ నటి దివి వాద్య, సీనియర్ జర్నలిస్ట్ స్వప్న, ప్రముఖ ఆంకాలజిస్ట్ డా.ప్రగ్యా చిగురుపాటి పాల్గొన్నారు. వీరితో పాటు కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్, వైద్య బృందం, సిబ్బంది ఈ వేడుకలో భాగమయ్యారు.

# మహిళా సంఘకర్త సావిత్రిబాయి పూలే..



**తొలి అక్షరం/గోదావరిఖని: మార్చి10:** ఆర్జీ-1 ఎస్సిసిఈఏ ప్రెసిడెంట్ వసంత్ కుమార్ అధ్యక్షతన సోమవారం సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చీఫ్ అడ్వైజర్ చిలుక శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆధునిక భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త, కవయిత్రి, మహాతల్లి సావిత్రిబాయి పూలే దేశంలో సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత, విద్య ద్వారానే బడుగు బలహీన %ఁ% పేద వర్గాలకు విముక్తి లభిస్తుందని నమ్మి పేద విద్యార్థులు, మహిళల హక్కుల కోసం తన జీవిత కాలం పోరాటం చేసిన క్రాంతి జ్యోతి మహాతల్లి సావిత్రిబాయి అన్నారు. బీసీ కులాల సంక్షేమానికి, అభివృద్ధికి అందరూ కృషి చేయాలని, బీసీ లు అందరూ ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ దేవ చారి, ట్రెజరర్ దేవులపల్లి రాజేందర్, ఆర్జీ -2 ఇంచార్జ్ అనుమాండ్ల నవీన్ కుమార్, అల్ డిపార్ట్మెంట్ సెక్రటరీస్, ఇతర బీసీ నాయకులు హాజరయ్యారు.



# కీర్తి సురేష్‌ను భయపెట్టిన పాత్ర ..!

కేరళలో పుట్టినప్పటికీ తమిళ్‌లో ఎక్కువ సినిమాలు చేసి తమిళ ముద్దుగుమ్మ అనిపించుకున్న కీర్తి సురేష్ ఇటీవలే పెళ్లి చేసుకుని కొత్త జీవితాన్ని మొదలు పెట్టింది. సుదీర్ఘ కాలంగా ప్రేమించిన వ్యక్తిని పెళ్లి చేసుకోవడంతో కీర్తి సురేష్ చాలా ఆనందంగా ఉంది. కోలీవుడ్‌లో వరుస సినిమాలతో స్టార్ హీరోయిన్‌గా దూసుకు పోతుంది. మరో వైపు బాలీవుడ్‌లోనూ హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం వెబ్ సిరీస్‌ను సైతం అక్కడ చేస్తుంది. టాలీవుడ్‌లోనూ ఈ అమ్మడికి మంచి క్రేజ్, డిమాండ్ ఉంది. ఇంతగా బిజీగా ఉన్న సమయంలో కీర్తి సురేష్ పెళ్లి చేసుకోవడంను చాలా మంది వ్యతిరేకిస్తున్నారు. మరో ఐదేళ్లు ఆగిన తర్వాత పెళ్లి చేసుకుని ఉంటే కెరీర్‌లో చాలా సాధించి ఉండేవారు అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.తాజాగా కీర్తి సురేష్ ఒక ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ముఖ్యంగా తన కెరీర్‌లో అత్యంత కఠినమైన సమయం ఏంటని, తన కెరీర్ మొత్తం మీద షూటింగ్ చేస్తున్న సమయంలో ఛాలెంజింగ్‌గా అనిపించిన సినిమా ఏంటి అనే విషయాలపై కీర్తి సురేష్ స్పందించింది. తెలుగులో నటించిన మహానటి సినిమా సమయంలో కీర్తి సురేష్ తీవ్రమైన ఒత్తిడికి గురి అయిందట. మహానటి సావిత్రి పాత్రను తాను పోషించగలనా అనే అనుమానం వ్యక్తం చేసిందట. ఎంతో మంది చేయలేం అంటూ తిరస్కరించిన తర్వాత కీర్తి సురేష్ ఛాలెంజ్‌గా తీసుకుని సావిత్రి పాత్రలో నటించింది. సినిమాలో అద్భుతంగా నటించి ఏకంగా జాతీయ అవార్డును సైతం సొంతం చేసుకుంది. మహానటి సినిమాలోని కీర్తి సురేష్ నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అంతే కాకుండా ఆ సినిమా కారణంగా పాన్ ఇండియా రేంజ్‌లో కీర్తి సురేష్ కి మంచి డిమాండ్ పెరిగింది. ఇండస్ట్రీలో కీర్తి సురేష్ అంటే ఓ బ్రాండ్ అనే స్థాయిలో మహానటి సినిమా ఆమెకు పేరు తెచ్చి పెట్టింది. ఆ సినిమా కారణంగా చాలా లేడీ ఓరియంటెడ్ సినిమా ఆఫర్లు కీర్తి సురేష్ వద్దకు వచ్చాయి. అందులో కొన్నింటికి ఓకే చెప్పిన కీర్తి సురేష్ ఆ సినిమాల్లోనూ తన నటనతో మెప్పించింది. కీర్తి సురేష్ టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోల సినిమాల్లో ఆఫర్ల కోసం వెయిట్ చేస్తుంది. మరో వైపు కోలీవుడ్‌లో మాత్రం క్రమం తప్పకుండా సినిమాలు చేసేందుకు గాను ఆఫర్లు వస్తూనే ఉన్నాయి.

## కన్నప్ప' నుంచి... 'సగమై.. చెరిసగమై' అంటూ సాగే ప్రేమ పాట విడుదల




డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'పై పాజిటివ్ బజ్ ఏర్పడిన సంగతి తెలిసిందే. శివా శివా శంకర పాట, రీసెంట్‌గా రిలీజ్ చేసిన రెండో టీజర్‌తో సినిమా మీద అంచనాలు మరింతగా పెరిగాయి. ఈ మూవీని ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో మరింతగా ప్రమోషనల్ కార్యక్రమాలను పెంచేశారు. ఈ సందర్భంగా ఓ బ్యూటీఫుల్ లవ్ మెలోడీ సాంగ్‌ను సోమవారం నాడు రిలీజ్ చేశారు.విష్ణు మంచు, ప్రీతి ముకుందన్ కనిపించే 'సగమై.. చెరిసగమై' అంటూ సాగే ఈ పాటను తాజాగా విడుదల చేశారు. ఈ పాటను రేవంత్, సాహితి చాగంటి ఆలపించారు. స్టీఫెన్ దేవస్సీ బాణీ హృదయాన్ని హత్తుకునేలా ఉంది. శ్రీమణి సాహిత్యం అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఈ సాంగ్ చిత్రీకరించిన తీరు, ఇక ప్రభు దేవా, బృందా కొరియోగ్రఫీ చేసిన విధానం, విష్ణు మంచు-ప్రీతి ముకుందన్‌ను చూపించిన తీరు, వారిద్దరి మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా ఉంది.శివ భక్తుడైన కన్నప్ప పురాణ కథను వెండితెరపై ఆవిష్కరించబోతోన్నారు. విష్ణు మంచు కన్నప్పగా, అక్షయ్ కుమార్ శివుడిగా, ప్రభాస్ రుద్రుడిగా, కాజల్ పార్వతీ మాతగా ఈ చిత్రంలో కనిపించనున్నారు. మోహన్ బాబు, మోహన్‌లాల్, బ్రహ్మానందం వంటి అద్భుతమైన తారాగణంతో తెరకెక్కిన కన్నప్ప చిత్రం ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

## శ్రీలీలకు చిరు సత్కారం




మెగాస్టార్ చిరంజీవి ఉమెన్స్ డే సందర్భంగా తన చెల్లెళ్లు మాధవి రావు, విజయ దుర్గ, తల్లి అంజనీదేవి, భార్య సురేఖతో కలిసి ఉన్న ఫోటోలను పోస్ట్ చేస్తూ తనతో పని చేసిన హీరోయిన్లతో పాటూ ప్రతీ ఒక్కరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలను తెలిపిన విషయం తెలిసిందే. అయితే అదే రోజు టాలీవుడ్ హ్యాపెనింగ్ హీరోయిన్ శ్రీలీల కూడా చిరంజీవిని కలిసి మహిళా దినోత్సవాన్ని జరుపుకున్న ఫోటోలను సోషల్ మీడియా ద్వారా షేర్ చేసి అందరికీ షాకిచ్చింది. ప్రస్తుతం విశ్వంభర షూటింగ్ అన్నపూర్ణ స్టూడియోస్ లో వేసిన స్పెషల్ సెట్స్ లో జరుగుతుంది. అదే స్టూడియోలో మరో షూటింగ్ లో ఉన్న శ్రీలీల, చిరంజీవి అక్కడే ఉన్నారన్న విషయాన్ని తెలుసుకుని ఆయన్ను కలవడానికి విశ్వంభర సెట్స్ కు వెళ్లింది. ఆ రోజు ఉమెన్స్ డే కావడంతో చిరంజీవి అక్కడే శ్రీలీలను శాలువా కప్పి సన్మానించి దుర్గాదేవి ప్రతిరూపమున్న శంఖాన్ని బహుమతిగా ఇచ్చారు. ఈ విషయాన్ని స్వయంగా శ్రీలీలనే సోషల్ మీడియా ద్వారా షేర్ చేసింది. ఓజీ శంకర్ దాదా ఎంబీబీఎస్ అంటూ మెగాస్టార్ తో దిగిన ఫోటోలను షేర్ చేసింది శ్రీలీల. మెగాస్టార్ ఆమెకు ఇచ్చిన ఆతిథ్యానికి ఎంతో సంబరపడిపోయిన శ్రీలీల, సెట్స్ లో తాను తిన్న రుచికరమైన ఉప్మా మరియు దోసెల గురించి కూడా ప్రస్తావించింది. ఉమెన్స్ డో రోజున చిరంజీవి గారు తనకు ఇచ్చిన బహుమతి చాలా ప్రత్యేకమని శ్రీలీల ఆ ఫోటోలను షేర్ చేస్తూ చెప్పుకొచ్చింది. ఇక శ్రీలీల నటించిన రాబిన్‌హుడ్ సినిమా రిలీజ్ కు రెడీ గా ఉంది. నితిన్ హీరోగా వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా మార్చి 28న రిలీజ్ కానుండగా, ఈ సినిమా ప్రమోషన్స్ డిఫరెంట్ గా జరుగుతూ ప్రతీ ఒక్కరినీ ఎట్రాక్ట్ చేస్తున్నాయి. దీంతో పాటూ బాలీవుడ్ లో కార్తీక్ ఆర్యన్ తో చేస్తున్న ఆషికి3 కోసం కూడా శ్రీలీల రెడీ అవుతుంది. మొత్తానికి శ్రీలీల పలు ఇండస్ట్రీల్లో తన సత్తా చాటుతూ రోజురోజుకీ మరింత బిజీగా మారిపోతుంది.



## అందాల తారకు లక్కీ ఆఫర్

'హరిహర వీరమల్లు సినిమాలో పంచమి అనే పాత్రలో నటిస్తోంది నిధి అగర్వాల్. ఆమె పాత్రలో గ్లామర్‌తో పాటు యాక్షన్ కూడా బాగానే ఉంటుందట. ఇప్పుడు నిధి అగర్వాల్‌కి మరో క్రేజీ ఛాన్స్ దొరికిందట. తమిళ హీరో సూర్య తెలుగులో ఎప్పుడు మంచి సినిమా చేస్తారా? అని తెలుగు ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మొత్తానికి ఆ సమయం ఇప్పుడు వచ్చేసింది.ఈ క్రమంలో దర్శకుడు వెంకీ అట్లూరికి సూర్య ఓకే చెప్పారు. ఏ గెటప్‌లు, సందేశాలు ఏమీ లేకుండా చక్కటి లవ్ స్టోరీని వెంకీ, సూర్యకి చెప్పారు. ఈ సినిమా జూన్ నుంచి ప్రారంభం కాబోతుంది. అయితే ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్స్‌కి స్కోప్ ఉందట. రెండో హీరోయిన్‌గా నిధి అగర్వాల్‌ను తీసుకోవాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. సితార నాగవంశీ ఈ సినిమాకి నిర్మాత. అన్నట్టు ఈ సినిమాకు మెయిన్ హీరోయిన్‌గా భాగ్యశ్రీ భోర్సేను తీసుకునే ప్లాన్‌లో ఉన్నారు. హరిహర వీరమల్లు సినిమాలో నిధి అగర్వాల్ పాత్ర విషయానికి వస్తే.. ఆమె పాత్ర చాలా బలంగా ఉంటుందని, సినిమాలో ఆమెకి ఓ బ్యాక్ స్టోరీ కూడా ఉంటుందని తెలుస్తోంది.

## 'రామాయణ్' కీలక సన్నివేశాల చిత్రీకరణ



బాలివుడ స్టార హిరొ రణబర కపూర రాముడిగా, హీరోయిన్ సాయి పల్లవి సీతగా బాలీవుడ్ దర్శకుడు నితేష్ తివారీ రామాయణ్ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. రావణుడిగా కన్నడ స్టార్ హీరో యష్ నటిస్తున్నారు. కాగా ఈ సినిమా తాజాగా ముంబైలో ఓ కీలక షెడ్యూల్ పూర్తి చేసుకున్నట్లు తెలిసింది. దీనిలో భాగంగా యష్ రణబీర్ కపూర్‌లపై కొన్ని కీలక సన్నివేశాలను షూట్ చేశారు. ఇక, తదుపరి షెడ్యూల్ వచ్చే వారం నుంచి ముంబైలోనే ప్రారంభించనున్నారు. ఆ షెడ్యూల్‌లో యష్‌తో పాటు ప్రధాన తారాగణంపై యుద్ధ నేపథ్య సన్నివేశాలు చిత్రీకరించనున్నారు.దర్శకుడు నితేష్ తివారీ రామాయణం రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. మొదటి భాగాన్ని 2026 దీపావళికి గ్రాండ్‌గా విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. అలాగే రెండవ భాగం 2027 దీపావళి సందర్భంగా థియేటర్లలో విడుదల అవుతుందని తెలిసింది. ఈ సినిమాలో సన్నీ డియోల్, రకుల్, లారా దత్తా వంటి ప్రముఖ నటీనటులు కూడా నటిస్తున్నారు. ఈ సినిమాపై పాన్ ఇండియా వైడ్‌గా భారీ అంచనాలు ఉన్నాయి. ఎలాగూ పవిత్ర ఇతిహాసం రామాయణం ఆధారంగా రాబోతుంది కాబట్టి, అన్ని వర్గాల్లోనూ ఆసక్తి ఉంది.

## అఖిల్ స్ట్రాంగ్ లైనప్..



అఖిల్ అక్కినేని కెరీర్ గత కొన్ని సంవత్సరాలుగా చాలా అప్‌డౌన్స్ చూస్తున్నాడు. అక్కినేని వారసుడిగా భారీ అంచనాలతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చినా, వరుస పరాజయాలు అతని మార్కెట్‌ను బాగా దెబ్బతీశాయి. ముఖ్యంగా ఏజెంట్ భారీ అంచనాల మధ్య విడుదలై, ఊహించని స్థాయిలో డిజాస్టర్ అవ్వడం అతనికి బిగ్ షాక్ లాంటిది. ఆ సినిమా తర్వాత అఖిల్ మళ్లీ పబ్లిక్ అప్పియరెన్స్‌లకు దూరంగా ఉంటూ, కొత్త సినిమాల ఎంపిక విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడనే టాక్ ఉంది. క్రియేషన్స్ బ్యానర్‌లో ఒక సినిమా, అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌లో మరో సినిమా లైనప్‌లో ఉన్నాయి. అయితే వీటిలో ఏ సినిమా ముందు సెట్స్‌పైకి వెళ్తుందో ఇంకా స్పష్టత రాలేదు. అన్నపూర్ణ స్టూడియోస్‌లోని ప్రాజెక్ట్ వచ్చే ఏడాది జనవరిలో మొదలవ్వొచ్చని సమాచారం. కానీ ఇంకా ప్రీ-ప్రొడక్షన్ పనులు సరిగా స్టార్ట్ కాలేదు. %ఖఎ% క్రియేషన్స్ ప్రాజెక్ట్ కూడా పూర్తిగా లాక్ కాలేదు. ఇదిలా ఉండగా, ఇప్పుడు కొత్తగా అఖిల్‌కు మరో ఆసక్తికరమైన ఆఫర్ వచ్చింది. స్టార్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ స్వయంగా నాగార్జున, అఖిల్‌ను కలిసి ఒక కథ వినిపించినట్లు టాలీవుడ్ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. పూరీ ఇటీవల లైగర్, డబుల్ ఇస్మార్ట్ సినిమాలతో తీవ్రంగా నిరాశపరిచాడు. కానీ ఇప్పుడిప్పుడే తన రైటింగ్ స్టైల్‌లో మార్పులు చేసుకుంటూ మళ్లీ ట్రాక్‌లోకి రావడానికి ప్రయత్నిస్తున్నాడు. ఆయన కథ వినిపించడమే కాకుండా, ఇది అఖిల్‌కు సరైన మాస్ మేకోవర్ ఇస్తుందనే కాన్సెప్ట్‌తో ముందుకొచ్చాడట. ఈ మూడు సినిమాలే కాకుండా, మురళీ కిషోర్ అబ్బూరుతో చేయబోయే ప్రాజెక్ట్ గురించి కూడా బజ్ ఉంది. చిత్తూరు బ్యాక్‌డ్రాప్‌లో పీరియాడికల్ యాక్షన్ లవ్ డ్రామాగా రూపొందే ఈ సినిమాపై కూడా నాగార్జున ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నట్లు టాక్. అలాగే ఈ సినిమాను %ఖఎ% క్రియేషన్స్‌తో కలిసి నిర్మించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఫలితంగా అఖిల్ కోసం మూడు కాకుండా నాలుగు ఆఫర్లు లైనప్‌లో ఉన్నట్లుగా తెలుస్తోంది. ఈ స్థితిలో అఖిల్ ఏ ప్రాజెక్ట్‌ను ఫస్ట్ లాక్ చేయబోతాడనేది ఇప్పుడిప్పుడే హాట్ టాపిక్‌గా మారింది. పూరీ జగన్నాథ్ ప్రాజెక్ట్ మాస్ ఆడియన్స్‌ను టార్గెట్ చేయడం ఖాయం. క్రియేషన్స్ సినిమా ప్రొడక్షన్ పరంగా స్ట్రాంగ్‌గా ఉంటుందనేది మరో ప్లస్. అన్నపూర్ణ బ్యానర్‌లో మూవీ అయితే అఖిల్ కెరీర్ కు మరో బూస్ట్ లాంటిది. ఏది తీసుకున్నా, ఈసారి అఖిల్ ఓ హిట్ కొట్టి స్టాండర్డ్ పెంచుకోవాల్సిన అవసరం ఉంది. మొత్తానికి, మూడు కాదు.. నాలుగు సినిమాలు లైనప్‌లో ఉన్నప్పటికీ, అఖిల్ ఏది మొదట సెట్స్‌పైకి తీసుకెళ్తాడనేది చూడాలి.